క్లుప్తంగా

పేదల కష్టాలెరిగిన నేత జగనన్న



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందిస్తున్న పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: పేదలు, బడుగు, బలహీన వర్గాల కన్నీళ్లు తుడిచే నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో 11వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను వార్డు కౌన్సిలర్ గౌని లావణ్యతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గౌని శ్రీరామిరెడ్డి, గోల్డ్ ఇస్మాయిల్, బషీర్‌అహ్మద్, నిజాముద్దీన్, కృష్ణమూర్తి, అజయ్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

కంబదూరు: ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మహిళలందరూ గ్రామ ప్రధాన పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్డీటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ సీఓ భాగ్యనందస్వామి మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆర్డీటీ మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ టీం లీడర్లు కృపమ్మ, గంగమ్మ, రాధమ్మ, లీలమ్మ, దురగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

కళ్యాణదుర్గం రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కేసీజీహెచ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ చేశారు. కార్యక్రమంలో కేసీజీహెచ్ హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు హనుమంతు, రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘టీడీపీలో ఎవరూ చేరలేదు’


వజ్రకరూరు: మండలంలోని పీసీ ప్యాపిలి తండాలో వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో ఏ ఒక్కరూ చేరలేదని వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు చంద్రానాయక్, ఎస్టీసెల్ మండల కార్యదర్శి విజయ్‌కుమార్‌నాయక్ తెలిపారు. సోమవారం వజ్రకరూరులో విలేకరులతో మాట్లాడారు. పీసీ ప్యాపిలి తండాలో 10 కుటుంబాలు వైఎస్సార్‌సీ పీని వీడి టీడీపీలో చేరినట్లు ఓ పత్రికలో వార్త ప్రచురితం కావడాన్ని నాయకులు ఖండించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగానే పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. టీడీపీ ఉనికి కోల్పోతుండడంతో ఆపార్టీ నాయకులు డ్రామాలకు తెరలేపారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ నియోజ కవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

వజ్రకరూరు: మండల కేంద్రానికి చెందిన కూలీలు బొలెరో వాహనంలో పాల్తూరుకు వెళుతూ ఉరవకొండ వద్ద వాహనం టైరు పగిలి, కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వజ్రకరూరు జెడ్పీటీసీ వశికేరి తేజేశ్వరి, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వశికేరి రమేష్, మండల కార్యదర్శి నల్లబోతులరాజు తదితరులు పరామర్శించారు. అనంతరం క్షతగాత్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పరామర్శ :
అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వజ్రకరూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్, రాష్ట్ర నాయకులు ఓ నల్లప్ప, బాలరంగయ్య, నగర కార్యదర్శులు ఆర్‌వీ నాయుడు, రామిరెడ్డి, తదితరులు పరామర్శించారు. గాయపడిన వారికి ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. సీపీఎం నాయకులు ప్రకాష్,వలి, బాబు, సురేష్, జీవ, రాజు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు



పంటకోత ప్రయోగాలు చేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం సమీపంలో సోమవారం పంట కోత ప్రయోగాలు చేశారు. రాము, శ్రీనివాసులు అనే రైతులకు చెందిన మిరప పంటలో పంట కోత ప్రయోగాల చేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ నియోజకవర్గ అధికారి నెట్టికంటయ్య, వీఏఏ రాజేష్, ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యానానికి ఉపాధి ఊతం

- ఐదేళ్లలో 13,421 ఎకరాల్లో పండ్లతోటల సాగు
- 4,439 మంది ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు స్థిరాస్తి
- 2024–25లో పండ్లతోటల పెంపకానికి మరింత ప్రాధాన్యం
- మూడు నియోజకవర్గాల్లో 2,200 ఎకరాల్లో సాగుకు శ్రీకారం



రాయదుర్గం సమీపంలో సాగు చేసిన మామిడితోట

రాయదుర్గం: సంప్రదాయ పంటలతో పోలిస్తే.. పండ్లు, కూరగాయల సాగుతోనే రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల ప్రభావం ఉద్యాన పంటలపై అంతగా ఉండదు. దీంతో దిగుబడులకు ఎలాంటి ఢోకా ఉండదు. సాధారణ పంటలు సాగు చేసి, నష్టాలు చవిచూస్తున్న రైతన్నలను గట్టెక్కించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ఉద్యాన పంటలు సాగు చేసేలా ప్రోత్సహించింది. గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పలు రాయితీలు ఇస్తూ అండగా నిలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు రైతుల స్థిరాస్తిని అభివృద్ధి చేసే దిశగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేశారు. దీంతో మెట్ట రైతులు సైతం వ్యవసాయ పంటల నుంచి పండ్ల తోటల సాగువైపు మళ్లుతున్నారు.

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో 2019 నుంచి 2024 వరకు 13,421 ఎకరాల్లో సాగుచేసిన పళ్లతోటలు కళకళ లాడుతున్నాయి. 4,439 మంది రైతులు ఆదాయం పొందుతున్నారు. టీడీపీ హయాంలో కంటే 40 శాతం అదనంగా పండ్లతోటల సాగు విస్తీర్ణం పెరిగింది. ఈ ఏడాది మూడు నియోజకవర్గాల్లోనూ 2,200 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగులోకి రానున్నాయి. ఐదెకరాల్లోపు పొలం ఉండి జాబ్‌కార్డు కలిగిన రైతులకు వందశాతం రాయితీ కూడా లభిస్తుంది.

2019 నుంచి 2024 వరకు సాగైన పండ్లతోటల వివరాలు

నియోజకవర్గం	రైతులు	ఎకరాలు
రాయదుర్గం	595	1,533
కళ్యాణదుర్గం	2,821	9,203
ఉరవకొండ	1,023	2,685

పలు రకాల పండ్లతోటల సాగుకు అవకాశం..
వందశాతం రాయితీతో మల్లెల, గులాబీతో పాటు మామిడి, బత్తాయి, నిమ్మ, జామ, సపోట, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, అంజూర, డ్రాగన్ ఫ్రూట్, చింత, యాపిల్ తదితర పంటలకు మూడేళ్లు, మునగ, మల్లె, గులాబీ, యాపిల్ బేర్ సాగుకు రెండేళ్లు పాటు నిర్వహణ బిల్లులు చెల్లిస్తారు. డ్రైలాండ్ హార్టికల్చర్ భూములు కలిగిన రైతులు అర్హులు.

ఆశించిన స్థాయిలో లాభాలు



2022–23 నుంచి ఉపాధి పథకం ద్వారా ఎకరా పొలంలో గులాబీ పూలతోట సాగు చేసుకున్నా. ఐదారు నెలల నుంచి పూలు కోతకు వచ్చాయి. కిలో రూ.100కు తక్కువ కాకుండా ధర పలుకుతోంది. ఇప్పటిదాకా సుమారు రూ.55 వేలు ఆదాయం వచ్చింది. మరో రెండేళ్లు వీటిని సంరక్షించుకుంటే ఆశించిన స్థాయి కంటే అధిక లాభాలు పొందొచ్చు.
– బి.నాగరాజు, రైతు, డీకొండాపురం, రాయదుర్గం మండలం

పూలతోటలతో ఆదాయం



2022–23లో ఉపాధి పథకం ద్వారా 4 ఎకరాల్లో వెయ్యి దానిమ్మ మొక్కలను మా అక్క పొలంలో నాటాను. ప్రస్తుతం పంట కాపుకొచ్చింది. తద్వారా రూ.4 నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తుంది. మరో మూడేళ్లు వీటిని సంరక్షించుకుంటే మరింత లాభాలు పొందొచ్చు.
– మంజునాథరెడ్డి, రైతు, రంగసముద్రం, గుమ్మఘట్ట మండలం

పండ్లతోటల పెంపకానికి పెద్దపీట



జిల్లాలో పండ్లతోటల పెంపకానికి పెద్దపీట వేశాం. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లోనూ ఆశించిన స్థాయి కంటే సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రభుత్వం స్థిరాస్తిని అభివద్ధి చేసేలా తోడ్పాటునందించింది. రాబోవు రోజుల్లో కళ్యాణదుర్గం హార్టికల్చర్ హబ్‌గా మారబోతోంది. అదే స్థాయిలో జిల్లా వ్యాప్తంగా ఉద్యాన పంటలు విస్తరించేలా కృషి చేస్తున్నాం. రైతులను కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తూ వారిలో చైతన్యం తీసుకొస్తున్నాం. – రమేష్‌నాయక్, ఏపీడీ, కళ్యాణదుర్గం

‘ఓటమి భయంతో కాలువకు మతిభ్రమించింది’

రాయదుర్గం: టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులుకు ఓటమి భయం పట్టుకొని, మతిభ్రమించిన వాడిలా వ్యవహరిస్తున్నారని రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఆయన మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో లోకల్– నాన్ లోకల్ మధ్య పోటీ ఉంటుందన్నారు. రాజకీయాల్లో లబ్ధి కోసం అనంతపురం నుంచి రాయదుర్గానికి వలస వచ్చిన పక్షి కాలువ శ్రీనివాసులు అన్నారు. తాను ఇక్కడే పుట్టి పెరిగిన వ్యక్తిని అన్నారు. అధికారంలోకొస్తే అంతు చూస్తామని బెదిరిస్తే..ఇక్కడెవరూ భయపడే వారులేరన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇసుక ద్వారా రూ.360 కోట్లు దోపిడీ చేశావని అప్పట్లో ఈనాడు పత్రికలో ‘ మంత్రి ఇలాకాలో కంత్రీల కులాసా’ శీర్షికన ప్రచురితం కావడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇలా ప్రతి దాంట్లో కమీషన్లు దండుకుని రూ.కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నీవు పేదలను దగా చేస్తే తమ ప్రభుత్వం ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుందన్నారు. మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఉండి ఏమి చేశాడని మాట్లాడతావా?.. ఆసమయంలో వైఎస్సార్ చలువతో రూ.36 కోట్లతో శాశ్వత తాగు నీటి పథకం తీసుకొచ్చేలా కృషి చేశానన్నారు. రాయదుర్గంలో మోడల్‌స్కూల్ శంకుస్థాపన చేసింది కూడా తానేనన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించానన్నారు. పట్టణానికి నీటి సరఫరా అందించే అతిపెద్ద నీటి ట్యాంకు నిర్మించానన్నారు. ఇలా చెప్పుకుంటూపోతే తాము అభివృద్ధి చేసింది ఎక్కువగానే ఉందన్నారు. ప్రజలంతా వైఎస్ జగన్ వెంటే ఉన్నారని, ఇలాంటి గిమ్మిక్కులు నీవూ, మీ చంద్రబాబు ఎన్ని చేసినా రాబోవు ఎన్నికల్లో మీకు ఓటమి ఖాయమన్నారు.

వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించుకుందాం



కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

- ‘ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ’లో ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా పారదర్శకంగా అందించాం.. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ప్రజలను కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు వడ్డే కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు. పలువురు కాలనీవాసులు నీటి సమస్య ఉందని ఎంపీ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన అక్కడి నుంచే మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ధోబీ, చిరు వ్యాపారులు, కిరాణా, హోటళ్లు, తోపుడు బండ్ల వ్యాపారులతో ఎంపీ ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయంఫణి, ఎంపీపీ మారుతమ్మ, కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, గంగమ్మ, కోఆప్షన్ మారుతి, సీనియర్ నాయకులు దొణస్వామి, సుధీర్, నరేంద్రరెడ్డి, తిరుమల వెంకటేశులు, గోళ్ల సూరి, రేవన్న, కేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, అఫ్జల్, బిక్కిహరి, పరంధామరెడ్డి, అంజి, మల్లికార్జున, నాయకులు తిమ్మరాజు, గంగాధర, శివప్ప, రమేష్, రవితేజ, వెంకటేష్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక
కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు వడ్డే కాలనీలో టీడీపీ నుంచి పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. సోమవారం కాలనీలో పర్యటించిన ఎంపీ రంగయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి, ఆహ్వానించారు. కాలనీలో టీడీపీ నుంచి వడ్డే రామన్న, వడ్డే లక్ష్మన్న, వడ్డే గంగాధర్, చిన్నా, మారుతి, శివ, లక్ష్మన్న, తిమ్మన్న, గంగన్న, వెంకటేశులు, పి. వెంకటేశులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు.

అర్హతే ప్రామాణికంగా ఇంటి పట్టాలు



బొమ్మనహాళ్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

- నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నవరత్నాల పథకాలతో నవశకం వచ్చిందని, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు, ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం 1,537 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, డీటీ సుజాత, ఎంపీడీఓ విజయమ్మ, వైస్ ఎంపీపీ రమేష్ , నాయకులు సత్యన్న, ఫొటో బసవరాజు, పరమేశ్వర, జయరామ్‌రెడ్డి, వీరన్నగౌడ్, గాదిలింగ, దర్గన్న, నబీసాబ్, తిప్పేస్వామి పాల్గొన్నారు.

అపద్ధాలు చెప్పడమే చంద్రబాబు నైజం
రాయదుర్గంటౌన్: ఇచ్చిన మాట తప్పడం, అపద్ధాలు చెప్పడమే ప్రతిపక్ష నేత చంద్రబాబు నైజమని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 17 వార్డులోని గుగ్గరొట్టి ఏరియా, ఆజాద్ స్కూల్ ఏరియా, వెంకటేశ్వర కాలనీల్లో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్, పార్టీ శ్రేణులు, కౌన్సిలర్లతో కలిసి ‘ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ’ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయ కులు వలీబాషా శ్రీనివాసులు, పొరాళ్ల శివకుమార్, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ మేకల శ్రీనివాసులు,ఎస్ఎంజీ ఘని, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీలక్ష్మీ, ఫక్రుద్దీన్, శ్రీనివాసరెడ్డి, మంజునాథ, చన్నవీరస్వామి, వార్డు ఇన్‌చార్జ్‌లు శ్రీరామిరెడ్డి, నిజాముద్దీన్, గోల్డ్ ఇస్మాయిల్, భీమనపల్లి దివాకర్, కృష్ణమూర్తి, దస్తగిరి, కొలిమి ఆనంద్ పాల్గొన్నారు.

రాయదుర్గం(డి హీరేహాళ్): ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం డీహీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లిలో సర్పంచ్ రాళ్ల రామలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డితో కలిసి జలజీవన్ పథకం ద్వారా ‘ఇంటింటికీ కొళాయి’ పనులకు భూమి పూజ చేశారు. మెట్టు మాట్లాడుతూ రూ.34 లక్షలతో ప్రతి ఇంటికీ కొళాయి ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. రూ.41 కోట్లతో 39 గ్రామాల్లో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం పనులు జరుగు తు న్నాయన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైస్ సర్పంచ్ నారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వన్నూర్‌స్వామి, నాయకులు రామకృష్ణారెడ్డి, అశోక్, శారద, భీమరెడ్డి, తమ్మినేని భీమరెడ్డి, కురుబ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎర్రిస్వామి, మంజునాథ, రమేష్, రామి రెడ్డి, మల్లికార్జున, రామిరెడ్డి ఆచార్య,శివ, జంబన్న, రమేష్, బసవరాజు, దేవరాజు పాల్గొన్నారు.

నేడు ‘జగనన్న ఆరోగ్య సురక్ష’

కణేకల్లు: మండలంలోని జక్కలవడికిలో మంగళవారం ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యర్రగుంట పీహెచ్‌సీ డాక్టర్ విజయ్ కుమార్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు.

జోడు లింగాలకు క్షీరాభిషేకం

కూడేరు: మాఘమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని కూడేరులో ప్రసిద్ధిగాంచిన స్వయంభు శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు శివశంకర్ శాస్త్రి మహేష్, ప్రవీణ్ స్వామి ఉదయం నుంచి సాయంత్రం వరకు శివపార్వతులకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం పూజలు చేశారు. పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

కరపత్రాల విడుదల

వజ్రకరూరు: గుత్తిలో ఈనెల 28న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొండూరు సురేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, గురు ప్రసా ద్, భీమలింగ, మోహన్, జేవీవీ జిల్లా నాయకుడు మల్లికార్జున, మైనార్టీ వభాగం నాయకుడు పట్టా ఖాజాపీరా తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ఉత్తమ జీవితం



బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

కణేకల్లు: ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మికతతోనే ఉత్తమ జీవితం ప్రాప్తిస్తుందని ఈద్గా మక్తాబ్ బోధకులు, హాఫీజ్ రఫీక్, ముతవల్లీ హాజీ మస్తాన్‌సాబ్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కణేకల్లులోని రామనగర్ ఈద్గామక్తాబ్‌లో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఏడాది పాటు మక్తాబ్‌లో చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు శాంతి వచనాలు, నమాజ్ ప్రాముఖ్యతతోపాటు తల్లిదండ్రులు, గురువులు, ఇరుగుపొరుగు వారితో ఎలా నడుచుకోవాలనే విషయాలపై వివరించారు. అనంతరం పవిత్ర ఖురాన్ పూర్తి చేసిన విద్యార్థులకు నిర్వాహకులు సర్టిఫికెట్‌తోపాటు బహుమతులను ప్రదానం చేశారు.

9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆర్బీ వంక (బొందనకల్లు) గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. వారి నుంచి రూ.3,950 స్వా. దీనం చేసుకొని, సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు మున్సిపల్ సమావేశం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం ఉదయం 10:30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప తెలిపారు.

జలధికి వెళ్లిన రాజుల దేవర
గుమ్మఘట్ట: మండలంలో ప్రసిద్ధి గాంచిన అడిగుప్ప గ్రామం రాజుల దేవర స్వామిని వేదవతి హగరిలో జలధికి తీసుకెళ్లారు. పవిత్ర గంగా జలంతో శాస్త్రోక్తంగా అభిషేకించి, పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని వీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు.

సేద్యం పనులు చేస్తుండగా ఎద్దు మృతి
బొమ్మనహాళ్: కొలగానహళ్లిలో సేద్యం పనులు చేస్తుండగా ఎద్దు మృతి చెందింది. బాధితుడు తెలిపిన మేరకు..గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే రైతు మూడెకరాల పొలంలో సేద్యం పనులు చేస్తున్నాడు. ఆకస్మాత్తుగా ఎద్దు కుప్పకూలిపోయింది. ఆరు నెలల క్రితం రూ.1.60 లక్షలతో కాడెద్దులను కొనుగోలు చేసినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

వైభవంగా శివమాలధారుల నగర సంకీర్తన
రాయదుర్గంటౌన్: పట్టణంలో శివమాలధారుల నగర సంకీర్తన వైభవంగా సాగింది. శాంతినగర్‌లోని పెద్ద మహంకాళి ఆలయం నుంచి శివుడి ఉత్సవ విగ్రహాన్ని అశ్వ రథంపై కొలువుదీర్చి వీధుల్లో ఊరేగించారు. బళ్లారి రోడ్డు, వినాయక సర్కిల్, పాత బస్టాండ్, అనంతపురం రహదారి, కణేకల్లు రోడ్డు, భంభంస్వామి రోడ్డు మీదుగా టీచర్స్ కాలనీ సమీపంలోని ఓంకారేశ్వరస్వామి ఆలయం వరకు ఊరేగించారు.

శ్రీసాయి ఆశ్రమానికి వంట వస్తువుల వితరణ
బొమ్మనహాళ్: కర్నూల్ జిల్లాలోని కోడుమూరు మండలం పాలకుర్తిలోని శ్రీసాయి సేవాశ్రమంలో అన్నదాన కార్యక్రమానికి దేవగిరి గ్రామస్తులు రూ. 5 లక్షల విలువజేసే ఆహార వస్తువులు వితరణ చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆశీస్సులతో 13 ఏళ్ల నుంచి బియ్యం, వంటనూనె, కంది, శనగ బేడలు, చెక్కెర, బెల్లం అందిస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

హెచ్ఎం అనిల్‌కుమార్‌కు పీహెచ్‌డీ ప్రదానం
రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న కడియాల అనిల్‌కుమార్‌కు శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేసింది. అనిల్‌కుమార్ ఆర్థికశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వెంకటనాయుడు పర్యవేక్షణలో అనంతపురం జిల్లా ‘ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధి, అభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర’ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను ఆయనకు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ నాయకులు టి.రామాంజనేయులు, రామకృష్ణ, మల్లికార్జున, ఖాసీం, రమేష్, ఆదినారాయణ, రవిచంద్ర తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి
కూడేరు: ప్రధాన దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ శివరాముడు సూచించారు. సోమవారం ఆయన దుకాణదారులతో పోలీసు స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 16న కూడేరు బస్టాండ్‌లో ఐదు దుకాణాల్లో చోరీ జరిగింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. గస్తీని కూడా ముమ్మరం చేస్తామన్నారు.

ఇంటి పట్టాలు ఇవ్వాలని నిరసన
కూడేరు: ముద్దలాపురం ప్రభుత్వ భూమిలో కొన్నేళ్లుగా పేదలు ఇళ్లు నిర్మించుకొని ఉన్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకే ఎంఎస్) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేశారు. సంఘం జిల్లా కోశాధికారి రాయుడు తదితరులు డీటీ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందించారు.

హెచ్‌ఐవీపై అవగాహన
వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు బృందం వీధినాటకాల ద్వారా హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గుంతకల్లు ప్రగతి మైత్రి మహిళా సంఘం సభ్యులు మాట్లాడారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అనుమానాల నివృత్తికి 1097 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయొచ్చన్నారు.

3న పల్స్ పోలియో
శెట్టూరు: మండలంలో మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డాక్టర్ వేణుకార్తికేయ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, సీహెచ్ఓ శోభాలత, పీహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్‌వైజర్ లీలావతి, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం
కళ్యాణదుర్గం రూరల్: బోరంపల్లిలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో సర్వేయర్, ఎలక్ట్రీషియన్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైనవారు మూడు నెలల శిక్షణకు మార్చి 15లోపు నమోదు చేసుకోవాలన్నారు. సెల్: 9490716015, 9701862179లో సంప్రదించాలన్నారు.

నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ
వజ్రకరూరు: వెంకటాంపల్లి పెద్దతండాలో నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజలు, పుణఃమండపారాధన, రుద్రహోమం, మృత్యుంజయ హోమం, మన్యసూక్త హోమం, పీఠసంస్కారం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జగన్‌తోనే నాయీ బ్రాహ్మణులకు ఆత్మగౌరవం



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

ఉరవకొండ: నాయీ బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆత్మగౌరవం కల్పించారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయలసీమ జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక హమాలీ కాలనీ ఎదురుగా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న త్యాగరాజ మందిరం (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి భూమి పూజ చేశారు. నాయీ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. కమ్యూనిటీ హాల్‌కు గౌరవాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జయలక్ష్మి దంపతులు రూ. 10,116 విరాళం అందించారు. సర్పంచ్ లలితమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ,ఉప సర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కాంత్, కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసు లు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, నాయకులు భీమరాజ్, హనమంతు, కృష్ణమూర్తి, రవిశంకర్, పామిడి జాకీర్, బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, మూలగిరిపల్లి ఓబన్న, కొడిగి గోవిందు, చందా చంద్రమ్మ, బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, పామిడిసలీం, జీఎంఎస్ షాకీర్, ఆసీఫ్, కపట్రాళ్ల బషీర్, పామిడి నూర్, బెళగల్ షమ్ము, అయ్యర్‌దాదు హాజరయ్యారు.

ఉరవకొండ: ఉరవకొండ అభివృద్ధే ధ్యేయంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డి కృషి చేస్తున్నారని ప్రణయ్‌రెడ్డి తెలిపారు. సోమవారం రూ.5 లక్షలతో జెడ్పీహెచ్ఎస్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం వెలిగొండ రోడ్డులో ఉన్న సయ్యద్ జమాలుద్దీన్ ఖాద్రీ దర్గాను ప్రణయ్‌రెడ్డి దర్శించుకున్నారు.

50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక
వజ్రకరూరు: పందికుంటలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో 50 కుటుంబాలు చేరాయి. సోమవారం వైఎసాసర్‌సీపీ కార్యాలయంలో టీడీపీ కుటుంబాలు పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు వడ్డే యుగంధర్, సతీష్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, వడ్లహరి, వడ్ల లింగరాజు, లాలుస్వామి, గోవిందు, ఆంజనేయులు, తిప్పయ్య, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, వడ్డే యోగేంద్ర, సుదా, కిష్ట, చిన్న నాగన్న,నాగరాజు, రమేష్, విష్ణు, చెంచులప్ప, హను మప్ప, రవి, గద్దర్ నాగరాజు, నేమకంటయ్య, అనిల్‌కుమార్, సురేష్, విజయ్, కిష్టయ్య, సుంకి రెడ్డి, పెన్నోబులేసు, చిన్నలాలుస్వామి, రంగప్ప, రాజు ,మహేష్, తిమ్మరాజు, ప్రసాద్,ఏసన్న, రామలింగ, మధు, చంద్రశేఖర్,రామాంజయులు, సుంకన్న, అంజినప్ప, నాగార్జున, ప్రసాద్ మరికొందరు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎస్పీఓ చైర్మన్ అమర్‌నాథ్, సీనియర్ నాయకులు వడ్డే మీసాల సుంకన్న, పీజీ సురేంద్ర, ప్రభాకర్, రత్నశేఖర్, మృత్యుంజయ, రామాంజనేయులు పాల్గొన్నారు.